# పేదల సర్కార్‌కు పట్టం కట్టండి

## పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి



బీఆర్‌ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, అక్టోబర్ 31 : మళ్లీ ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ కాలనీలను మరింత అభివృద్ధి పరుస్తానని ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇప్పటి వరకు ఎవరూ చేయని అభివృద్ధిని తాను చేశానని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీరు ఊహించినకంటే ఎక్కువగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం కేసిఆర్ అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్నారన్నారు. మరోసారి సీఎం కేసిఆర్ ముఖ్యమంత్రిగా అవుతారని, పేదల కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వానికి పట్టం కట్టాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదలకు ఇంకా ఏదో చేయాలనే ఆలోచనలో సీఎం పనిచేస్తున్నారని అలాంటి నాయకుడిని మళ్లీ సీఎం చేస్తే మీరు ఊహించినదానికంటే ఎక్కువగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కొత్త కొత్త నాయకులు వచ్చి మోసపూరితమైన వాగ్దానాలు చేస్తున్నారని వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని వారి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్, మార్కెట్‌కమిటీ చైర్మన్ సురేందర్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ వేముల కిరణ్, కోఆప్షన్ సభ్యుడు ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

### మళ్లీ ఒకసారి అవకాశం కల్పించండి

**పరిగి టౌన్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి పరిగి మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు మల్లేమానిగూడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సీఎం కేసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారన్నారు.మళ్లీ ఒకసారి అవకాశం కల్పించి మహేశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు మౌలానా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లేమానిగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ప్రతిమారెడ్డి

## ప్రభుత్వ పథకాలను గడప గడపకూ తీసుకెళ్లాలి

కులకచర్ల, అక్టోబర్ 31: బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పుట్ట పహాడ్ గ్రామంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ కృషితో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి కార్యకర్త గడప గడపకు వెళ్లాలన్నారు. గతంలో సంక్షేమ పథకాలను అందించే క్రమంలో మధ్యవర్తుల ప్రమేయంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడేవారని నేడు మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందించిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనీల్‌రెడ్డి, చౌడాపూర్ మండల అధ్యక్షుడు సత్తినేని సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ రాందాస్‌నాయక్, కులకచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజు, వైస్ ఎంపీపీ రాజశేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు రాజప్ప, మొగులయ్య, నర్సింహులు, వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

## బీఆర్‌ఎస్ విజయానికి కృషి చేయాలి

### కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



ఉడిమేశ్వరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్, అక్టోబర్ 31 : వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఉడిమేశ్వరంలో నిర్వహించిన నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని,బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో గురించి వివరంగా ప్రజలకు చెప్పాలని సూచించారు. మంత్రులు, ప్రభుత్వ సహకారంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, వేల కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని నరేందర్‌రెడ్డి అన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించడంతో పాటు కాంగ్రెస్ మోసపూరిత వాగ్ధానాలను ఎండగట్టాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు మధు యాదవ్ నాయకులు పాల్గొన్నారు.

## ‘బీఆర్‌ఎస్ నేతలు ఎవరూ కాంగ్రెస్‌లో చేరలేదు’

మహ్మదాబాద్, అక్టోబర్ 31:బీఆర్‌ఎస్ నాయకులు ఎవరూ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరలేదని ఉమ్మడి మండల జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్‌లో కొనసాగుతూ పార్టీ వ్యవహారాలకు దూరమున్న వారికే మళ్లీ పార్టీ కండువా వేసి పార్టీలో చేరారంటూ ప్రచారం చేయడం తగదన్నారు. మంగళ వారం మండల పరిధిలోని గాధిర్యాల్‌లో వంద మంది బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారంటూ ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. గాధిర్యాల్ మాజీ ఎంపీటీసీ సత్యమ్మ గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచారని తిరిగి ఆమె పార్టీలో చేరారంటూ కండువా కప్పి పార్టీలో చేరినట్లు అబద్ధపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

### ఆ వార్తల్లో నిజం లేదు..

బొంరాస్‌పేట, అక్టోబర్ 31 : ఈ నెల 30వ తేదీన తిరుపతిరెడ్డి సమక్షంలో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని మండలంలోని గట్టెనాయక్‌తండా సర్పంచ్ లక్ష్మీబాయి అన్నారు. మంగళ వా రం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తాను బీఆర్‌ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గెలిచిన తరువాతనే గట్టెనాయక్‌తండా అభివృద్ధి సాధించిందని అన్నారు. బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు నర్సింహా రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని అన్నారు. తాము ఎల్లవేళలా పట్నం నరేందర్‌రెడ్డి వెంటే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు శంకర్‌నాయక్ చందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పటేల్ జయంతి

గండీడ్, అక్టోబర్ 31: మండల పరిధిలోని వెన్నాచేడ్‌లో మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ, వివేకానంద యువజన సంఘా ల ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం దగ్గర కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యువజన సంఘం ప్రధాన కార్య దర్శి బాల్‌రాజ్ సర్పంచు పుల్లారెడ్డి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు కోడూరు శివకృష్ణ, ఉపాధ్యక్షుడు నరేశ్, సంయుక్త కార్యదర్శి బుగ్గయ్య, వరుణ్ గౌడ్, ఛత్రపతి శివాజీ యువజన సంఘం అధ్యక్షుడు హరీశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడిగే నరేందర్, సంయుక్త కార్యదర్శి నాగరాజు, రెండు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## దాడి హేయమైన చర్య

మహ్మదాబాద్, అక్టోబర్ 31: దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేయడం హేయమైనచర్య అని బీఆర్‌ఎస్ పార్టీ ఉమ్మడి మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి ఒక ప్రకటనలో ఖండించారు. బీఆర్‌ఎస్‌కు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందన్నారు. కత్తులతో దాడులు చేసి బెదిరింపులకు పాల్పడినంత మాత్రన బీఆర్‌ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై చైతన్యం




అవగాహన కల్పిస్తున్న స్వీప్ నోడల్ అధికారి మల్లేశం

పరిగి టౌన్, అక్టోబర్ 31 : ఓటు వజ్రాయుధం లాంటిదని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి మల్లేశం సూచించారు. మంగళవారం పరిగి పల్లవి కళాశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. నవంబర్ 30వ తేదీన ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి కాటోజి, కళాశాల ప్రిన్సిపాల్ తేజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రక్రియపై అవగాహన

బొంరాస్‌పేట, అక్టోబర్ 31 : వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియో గించుకోవాలని ఆర్ఐ రవిచారి, కొడంగల్ సీడీపీ వో జయరాం నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని వడిచెర్ల గ్రామంలో చెంచులకు ఎన్నికల ప్రక్రియపై వారు అవగాహన కల్పిం చారు. ఓటు ఎలా వినియోగించుకోవాలని, ఓటరుగా పేరు ఎలా నమోదు చేసుకోవాలో అంశాల గురించి వివరించారు. కార్య క్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## మహేశ్‌రెడ్డిని మళ్లీ గెలిపిద్దాం

పూడూరు,అక్టోబర్ 31: బీఆర్‌ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటేద్దాం మహేశ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిద్దామని ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం కంకల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఎంపీపీ మలేశం, నాయకులు నీరటి నర్సింహులు, ప్రభాకర్‌గుప్తా, వీరన్న, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నుంచి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సహకారంతో రాకంచర్ల నుంచి కంకల్,పుడుగుర్తి వరకు రూ.5కోట్ల నిధులతో బీటి రోడ్డు ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

## నేడు ధారూరులో ప్రచారం

ధారూరు,అక్టోబర్ 31: ధారూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రాజూనాయక్, ప్రధానకార్యదర్శి కావలి అంజ య్యలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు అంతారం గ్రామంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, అనంతరం మండల పరిధిలోని నాగసముందర్, అల్లాపూర్, అంపల్లి, గురుదోట్ల, పులిచింతమడుగు తాండ గ్రామాల్లోను ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొనాలని వారు కోరారు.

## పోలింగ్ అధికారులకు శిక్షణ



ఎన్నికల నిబంధనల గురించి వివరిస్తున్న రిటర్నింగ్ అధికారి

కొడంగల్, అక్టోబర్ 31 : ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికల్లో పాల్గొనే పోలింగ్ సిబ్బందికి మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీవోలు, ఏపీవోలకు అధికారులు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ పర్యవేక్షించారు. ఆయా మండలాల తాసిల్దార్లు పాల్గొన్నారు. కాగా శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 3వ తేదీ నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలని రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించి మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో పార్టీల నాయకులు పాల్గొన్నారు.